09-05-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - అత్యంత కఠినమైన రోగము - ఎవరో ఒకరి నామరూపాలలో చిక్కుకోవడము, అంతర్ముఖులుగా అయి ఈ రోగాన్ని చెక్ చేసుకోండి మరియు దీని నుండి ముక్తులుగా అవ్వండి"

ప్రశ్న:- నామరూపాల రోగాన్ని సమాప్తం చేయడానికి యుక్తి ఏమిటి? దీని వలన ఏయే నష్టాలు కలుగుతాయి?

జవాబు:- నామరూపాల రోగాన్ని సమాప్తం చేయడానికి ఒక్క తండ్రితో సత్యాతి-సత్యమైన ప్రేమను పెట్టుకోండి. స్మృతి చేసే సమయంలో బుద్ధి భ్రమిస్తూ ఉంటే, దేహధారుల వైపుకు వెళ్తూ ఉంటే, తండ్రికి సత్యాతి-సత్యముగా వినిపించండి. సత్యం చెప్పినట్లయితే తండ్రి క్షమిస్తారు. సర్జన్ నుండి రోగాన్ని దాచి పెట్టకండి. బాబాకు వినిపించడం వలన అప్రమత్తం అవుతారు. బుద్ధి ఎవరి నామ-రూపాలలోనైనా చిక్కుకుని ఉన్నట్లయితే తండ్రితో బుద్ధి జోడించబడదు. వారు సర్వీస్ కు బదులుగా డిస్సర్వీస్ చేస్తారు. తండ్రిని నిందింపజేస్తారు. ఇటువంటి నిందకులు ఎంతో కఠినమైన శిక్షకు పాత్రులవుతారు.

ఓం శాంతి. ఇప్పుడు ప్రతి ఒక్కరికీ తండ్రి నుండి వారసత్వము లభిస్తోందని పిల్లలకు తెలుసు. సోదరునికి సోదరుని ద్వారా ఎప్పుడూ వారసత్వము లభించదు, అంతేకాక సోదరుడైనా లేక సోదరియైనా, వారికి ప్రతి ఒక్కరి అవస్థను గురించి తెలియదు. అన్ని సమాచారాలూ బాప్ దాదా వద్దకు వస్తాయి. ఇది ప్రాక్టికల్ విషయము. ప్రతి ఒక్కరూ స్వయాన్ని చూసుకోవాలి - నేను ఎంతవరకు స్మృతి చేస్తున్నాను? ఎవరి నామ-రూపాలలోనైనా ఎంతవరకు చిక్కుకొని ఉన్నాను? ఆత్మనైన నా యొక్క వృత్తి ఎక్కడెక్కడ వరకు వెళ్తుంది? ఆత్మకే స్వయం తెలుసు. స్వయాన్ని ఆత్మగానే భావించవలసి ఉంటుంది. నా వృత్తి ఒక్క శివబాబా వైపుకే వెళుతోందా లేక ఇంకెవరి నామ-రూపాల వైపుకైనా వెళుతోందా? ఎంత వీలైతే అంత స్వయాన్ని ఆత్మగా భావిస్తూ ఒక్క తండ్రినే స్మృతి చేయాలి, మిగిలిన వాటన్నింటినీ మర్చిపోతూ ఉండాలి. తమ హృదయాన్ని ప్రశ్నించుకోవాలి - నా హృదయం ఒక్క తండ్రి వైపు తప్ప ఇంకెటు వైపుకూ భ్రమించడం లేదు కదా? ఎక్కడైనా వ్యాపార, వ్యవహారాల వైపుకు లేక గృహస్థ వ్యవహారముల వైపుకు, మిత్ర-సంబంధీకులు మొదలైనవారి వైపుకు బుద్ధి వెళ్ళడం లేదు కదా? అంతర్ముఖులుగా అయి చెక్ చేసుకోవాలి. ఎప్పుడైతే ఇక్కడకు వచ్చి కూర్చుంటారో అప్పుడు మిమ్మల్ని మీరు చెక్ చేసుకోవాలి. ఇక్కడ ఎవరో ఒకరు ఎదురుగా యోగములో కూర్చుంటారు, వారు కూడా శివబాబానే స్మృతి చేస్తూ ఉంటారు. వారు తమ పిల్లలను స్మృతి చేస్తారని కాదు. స్మృతి అయితే శివబాబానే చేయాలి. ఇక్కడైతే శివబాబా స్మృతిలోనే కూర్చున్నారు. ఇక్కడ కళ్ళు తెరిచి కూర్చుని ఉన్నా లేక కళ్ళు మూసుకొని కూర్చున్నా ఉన్నా, ఇదైతే బుద్ధి ద్వారా అర్థం చేసుకోవలసిన విషయము. బాబా ఏమి అర్థం చేయిస్తారు అని తమ హృదయాన్ని ప్రశ్నించుకోవాలి. మనమైతే ఒక్కరినే స్మృతి చేయాలి. ఇక్కడ ఎవరైతే కూర్చుంటారో వారు ఒక్క శివబాబా స్మృతిలోనే ఉంటారు. వారు మిమ్మల్ని చూడరు. ఎందుకంటే వారికి ఎవరి అవస్థను గురించి తెలియనే తెలియదు. ప్రతి ఒక్కరి సమాచారము తండ్రి వద్దకు వస్తుంది. ఏయే పిల్లలు మంచివారో, ఎవరి లైన్ క్లియర్ ఉందో వారికి తెలుసు. వారి బుద్ధియోగము ఇంకెటు వైపుకూ వెళ్ళదు. అలా బుద్ధియోగము భ్రమించేవారు కూడా కొందరు ఉంటారు, మళ్ళీ మురళి వినడం ద్వారా వారు మారుతూ ఉంటారు కూడా. నేను చేస్తుంది పొరపాటు, నా దృష్టి, వృత్తి నిజానికి తప్పుగా ఉండేది, ఇప్పుడిక దానిని సరిచేసుకోవాలి అని భావిస్తారు. చెడు వృత్తిని వదిలివేయాలి. ఇది తండ్రి అర్థం చేయిస్తున్నారు, ఇలా సోదరులు సోదరులకు అర్థం చేయించలేరు. వీరి వృత్తి, దృష్టి ఎలా ఉంది అన్నది తండ్రే చూస్తారు. తండ్రికే అందరూ తమ హృదయము యొక్క స్థితిగతులను గురించి వినిపిస్తారు. శివబాబాకు చెప్పినప్పుడు ఈ దాదా కూడా అర్థం చేసుకుంటారు. ప్రతి ఒక్కరూ వినిపించడం ద్వారా, వారిని చూడడం ద్వారా కూడా అర్థం చేసుకుంటారు. దాదా ఎప్పటివరకైతే వినరో అప్పటివరకూ వీరు ఏమి చేస్తున్నారు అన్నది వారికేం తెలుస్తుంది? నడవడిక ద్వారా, సేవ ద్వారా - వీరికి ఎంతో దేహాభిమానము ఉంది, వీరికి తక్కువగా ఉంది, వీరి నడవడిక సరిగ్గా లేదు అన్నది అర్థం చేసుకుంటారు. ఎవరో ఒకరి నామ-రూపాలలో చిక్కుకొని ఉంటారు. ఎవరి వైపుకైనా బుద్ధి వెళుతోందా? అని బాబా అడుగుతారు. కొందరు స్పష్టంగా చెప్తారు, మరికొందరు నామ-రూపాలలో ఎంతగా చిక్కుకొని ఉన్నారంటే, దాని కారణంగా వారు అసలు చెప్పనే చెప్పరు. వారు తమను తామే నష్టపరచుకుంటారు. తండ్రికి తెలియజేయడం ద్వారా వారు క్షమించబడతారు, మళ్ళీ భవిష్యత్తు కోసం కూడా సంభాళించుకుంటారు. తమ వృత్తిని గురించి సత్యముగా చెప్పనివారు ఎందరో ఉన్నారు, వారికి సిగ్గుగా అనిపిస్తుంది. ఎవరైనా ఏదైనా తప్పుడు పని చేసినప్పుడు సర్జన్ కు చెప్పరు, కానీ అలా దాచిపెట్టడం వలన ఆ రోగము ఇంకా వృద్ధి చెందుతుంది. ఇక్కడ కూడా అలాగే ఉంది. తండ్రికి తెలియజేయడం ద్వారా తేలికగా అవుతారు. లేదంటే అది లోపల ఉండడం వలన భారీగా

ఉంటారు. తండ్రికి తెలియజేయడం ద్వారా మళ్ళీ ఇంకెప్పుడూ అలా చేయరు. భవిష్యత్తులో తమ విషయములో తాము అప్రమత్తంగా కూడా ఉంటారు. ఒకవేళ బాబాకు చెప్పకపోతే, ఆ రోగము వృద్ధి చెందుతూ ఉంటుంది. వీరు ఎంతో సేవాధారులు అని తండ్రికి తెలుసు. వీరి అర్హత ఎలా ఉంది, సేవలో కూడా ఎలా ఉంటున్నారు, ఎవరినీ పట్టుకొని వ్రేలాడడం లేదు కదా, అని ప్రతి ఒక్కరి జన్మపత్రిని చూస్తారు, అప్పుడు వారిపై అంతటి ప్రేమను ఉంచుతారు, ఆకర్షిస్తారు. కొందరైతే చాలా మంచి సేవను చేస్తారు. వారి బుద్ధియోగము ఎప్పుడూ ఎటువైపుకూ వెళ్ళదు. అయితే ఇంతకుముందు వెళ్ళేది, ఇప్పుడు అప్రమత్తంగా ఉన్నారు. వారు చెప్తారు - బాబా, ఇప్పుడు నేను అప్రమత్తంగా ఉన్నాను, ఇంతకుముందు ఎన్నో పొరపాట్లు చేసేవాడిని. దేహాభిమానంలోకి రావడం వల్ల పొరపాట్లే జరుగుతాయని అర్థం చేసుకుంటారు, అప్పుడిక పదవి అయితే భ్రష్టమైపోతుంది. ఎవరికీ తెలియకపోయినా సరే, పదవి అయితే తప్పకుండా భ్రష్టమైపోతుంది. ఇందులో హృదయము యొక్క స్వచ్ఛత ఎంతో కావాలి, అప్పుడే ఉన్నత పదవిని పొందుతారు. వారి బుద్ధిలో ఎంతో స్వచ్ఛత ఉంటుంది! ఈ లక్ష్మీ-నారాయణుల ఆత్మలో ఎంతో స్వచ్ఛత ఉంటుంది కదా, అందుకే వారు ఉన్నత పదవిని పొందారు. వీరి వృత్తి నామ-రూపాల వైపు ఉంది, వీరు దేహీ-అభిమానులుగా ఉండడం లేదు, ఆ కారణంగా పదవి కూడా తగ్గిపోతూ వచ్చింది అని కొందరి విషయములో భావించడం జరుగుతుంది. రాజు నుండి మొదలుకుని ప్రజలు వరకు నంబరువారు పదవులైతే ఉన్నాయి కదా. ఇలా ఎందుకు జరుగుతుంది? ఇది కూడా అర్థం చేసుకోవాలి. నంబరువారుగా అయితే తప్పకుండా అవుతారు. కళలు తగ్గిపోతూనే ఉంటాయి. ఎవరైతే 16 కళల సంపూర్ణులుగా ఉంటారో, వారు తర్వాత 14 కళలలోకి వచ్చేస్తారు. ఈ విధముగా కొద్దికొద్దిగా తగ్గుతూ-తగ్గుతూ కళలు తప్పకుండా దిగిపోతాయి. 14 కళలు ఉన్నా మంచిదే, కానీ తర్వాత వామమార్గములోకి దిగిపోవడంతో వికారులుగా అయిపోతారు, ఆయుష్షు కూడా తగ్గిపోతుంది. అప్పుడిక రజో, తమోగుణీగా అవుతూ ఉంటారు. తగ్గిపోతూ, తగ్గిపోతూ పాతబడుతూ ఉంటారు. ఆత్మ శరీరముతో పాతబడుతూ ఉంటుంది. ఈ జ్ఞానమంతా ఇప్పుడు పిల్లలైన మీలో ఉంది. ఏ విధముగా 16 కళల నుండి దిగుతూ, దిగుతూ మళ్ళీ మనుష్యులుగా అయిపోతారు అనేది మీకు తెలుసు. దేవతల మతమైతే ఉండదు. తండ్రి మతము లభించిన తర్వాత ఇక 21 జన్మల వరకు మతము లభించాల్సిన అవసరమే ఉండదు. మీ ఈ ఈశ్వరీయ మతము 21 జన్మలు కొనసాగుతుంది, మళ్ళీ ఎప్పుడైతే రావణ రాజ్యం వస్తుందో అప్పుడు మీకు రావణుని మతము లభిస్తుంది. దేవతలు వామమార్గములోకి వెళ్ళారు అని చూపిస్తారు కూడా. ఇతర ధర్మాల వారిలో ఇటువంటి విషయము ఉండదు. దేవతలు ఎప్పుడైతే వామమార్గములోకి వెళ్తారో అప్పుడు ఇతర ధర్మాల వారు వస్తారు.

తండ్రి అర్థం చేయిస్తారు - పిల్లలూ, ఇప్పుడైతే మీరు తిరిగి వెళ్ళాలి. ఇది పాత ప్రపంచము. డ్రామాలో ఇది కూడా నా పాత్ర. పాత ప్రపంచాన్ని కొత్తగా తయారుచేయాలి, ఇది కూడా మీరు అర్థం చేసుకుంటారు. ప్రపంచములోని మనుష్యమాత్రులకు ఏమీ తెలియదు. మీరు ఎంతో అర్థం చేయిస్తారు, అయినా కానీ కొందరు మంచి అభిరుచిని చూపిస్తారు, కొందరైతే తమ మతమునే ఇస్తూ ఉంటారు. ఈ లక్ష్మీ-నారాయణులు ఉన్నప్పుడు పవిత్రత, సుఖ, శాంతులన్నీ ఉండేవి. పవిత్రతకు సంబంధించినదే ముఖ్యమైన విషయము. సత్యయుగములో దేవతలు పవిత్రముగా ఉండేవారని మనుష్యులకు తెలియదు. దేవతలకు కూడా పిల్లలు మొదలైనవారు ఉన్నారు కదా అని వారు భావిస్తారు. కానీ అక్కడ యోగబలముతో ఎలా జన్మిస్తారు? అన్నది ఎవ్వరికీ తెలియదు. మొత్తం జీవితకాలమంతా పవిత్రముగా ఉంటే పిల్లలు ఎలా పుడతారు? అని అంటారు. ఈ సమయంలో పవిత్రముగా అవ్వడం ద్వారా 21 జన్మలు పవిత్రముగా ఉంటారు అని వారికి అర్థం చేయించాలి. అనగా శ్రీమతముపై మనం నిర్వికారీ ప్రపంచాన్ని స్థాపన చేస్తున్నాము. శ్రీమతము ఒక్క తండ్రిదే. మనుష్యుల నుండి దేవతలుగా తయారుచేయడానికి భగవంతునికి ఎంతో సమయం పట్టదు అన్న గాయనం కూడా ఉంది. ఇప్పుడు అందరూ మనుష్యులుగా ఉన్నారు, తర్వాత దేవతలుగా అవుతారు. ఇప్పుడు శ్రీమతముపై మనం దైవీ ప్రభుత్వాన్ని స్థాపిస్తున్నాము, ఇందులో పవిత్రత ఎంతో ముఖ్యమైనది. ఆత్మయే పవిత్రముగా అవ్వాలి. ఆత్మయే రాతిబుద్ధి కలదిగా అయ్యింది, ఈ విషయాన్ని పూర్తిగా స్పష్టం చేసి తెలియజేయండి. తండ్రియే సత్యయుగ దైవీ ప్రభుత్వాన్ని స్థాపించారు, దానిని ప్యారడైజ్ (స్వర్గం) అని అంటారు. మనుష్యులను దేవతలుగా తండ్రే తయారుచేసారు. మనుష్యులు పతితంగా ఉండేవారు, వారిని పతితం నుండి పావనంగా ఎలా తయారుచేసారు? నన్నొక్కరినే స్మృతి చేసినట్లయితే మీరు పావనంగా అయిపోతారు అని పిల్లలకు తెలియజేశారు. ఈ విషయాన్ని మీరు ఎవరికైనా వినిపిస్తే వారి హృదయానికి హత్తుకుంటుంది. ఇప్పుడు పతితం నుండి పావనంగా ఎలా అవుతారు? తప్పకుండా తండ్రిని స్మృతి చేయవలసి ఉంటుంది. ఇతర సాంగత్యాల నుండి బుద్ధియోగాన్ని తెంచి ఒక్కరి సాంగత్యముతో జోడించాలి, అప్పుడే మనుష్యుల నుండి దేవతలుగా అవ్వగలుగుతారు. ఈ విధంగా అర్థం చేయించాలి. మీరు ఏదైతే అర్థం చేయించారో అది డ్రామానుసారంగా పూర్తిగా కరక్ట్. ఇదైతే అర్థం చేసుకుంటారు, అయినా కానీ అర్థం

చేయించేందుకు ప్రతి దినము పాయింట్లు లభిస్తూ ఉంటాయి. మనం పతితం నుండి పావనంగా ఎలా అవ్వాలి అన్నదే ముఖ్యమైన విషయము. తండ్రి అంటారు, దేహపు అన్ని ధర్మాలనూ వదిలి నన్నొక్కరినే స్మృతి చేయండి. ఈ పురుషోత్తమ సంగమయుగము గురించి కూడా పిల్లలైన మీకే తెలుసు. మనం ఇప్పుడు బ్రాహ్మణులుగా అయ్యాము, ప్రజాపిత బ్రహ్మకు సంతానము. తండ్రి మనల్ని చదివిస్తారు. బ్రాహ్మణులుగా అవ్వకుండా మనం దేవతలుగా ఎలా అవుతాము. ఈ బ్రహ్మ కూడా పూర్తి 84 జన్మలను తీసుకుంటారు, మళ్ళీ వారే మొదటి నంబరును తీసుకోవాల్సి ఉంటుంది. తండ్రి వచ్చి ప్రవేశిస్తారు. కావున ముఖ్యమైన విషయము ఒక్కటే - స్వయాన్ని ఆత్మగా భావిస్తూ తండ్రిని స్మృతి చేయండి. దేహాభిమానములోకి రావడం వల్ల ఎక్కడో అక్కడ పేలాడుతూ ఉంటారు. దేహీ-అభిమానులుగా అయితే అందరూ అవ్వలేరు. మిమ్మల్ని మీరు పూర్తిగా చెక్ చేసుకోండి - నేను ఎక్కడా దేహాభిమానంలోకైతే రావడం లేదు కదా? నా ద్వారా ఎటువంటి వికర్మలైతే జరుగడం లేదు కదా? నియమ విరుద్ధమైన నడవడిక అయితే లేదు కదా? చాలామంది ద్వారా ఈ విధంగా జరుగుతూ ఉంటుంది. వారు అంతిమములో ఎన్నో శిక్షలకు పాత్రులవుతారు. ఇప్పుడు ఇంకా కర్మాతీత అవస్థ తయారవ్వలేదు. కర్మాతీత అవస్థ కలవారి యొక్క అన్ని దుఃఖాలు దూరమైపోతాయి. వారు శిక్షల నుండి విముక్తులైపోతారు. రాజులుగా నంబరువారుగా తయారవుతారు, తప్పకుండా కొందరి పురుషార్థము తక్కువగా ఉంటుంది, ఆ కారణంగానే శిక్షలను అనుభవించవలసి ఉంటుంది అని ఆలోచించడం జరుగుతుంది. ఆత్మయే గర్భ జైలులో శిక్ష అనుభవిస్తుంది. ఆత్మ గర్భములో ఉన్నప్పుడు, నన్ను బయటకు తీయండి, మళ్ళీ నేను పాప కర్మలను చేయను అని అంటుంది. ఆత్మయే శిక్ష అనుభవిస్తుంది. ఆత్మయే కర్మలను, వికర్మలను చేస్తుంది. ఈ శరీరము ఎందుకూ పనికిరానిది, కావున ముఖ్యమైన విషయము - స్వయాన్ని ఆత్మగా భావించడము. తప్పకుండా అన్నీ చేసేది ఆత్మయే అని భావించాలి. ఇప్పుడు ఆత్మలైన మీరందరూ తిరిగి వెళ్ళాలి, అందుకే ఈ జ్ఞానం లభిస్తుంది. మళ్ళీ ఇంకెప్పుడూ ఈ జ్ఞానం లభించదు. ఆత్మాభిమానులు అందరినీ సోదరులుగానే చూస్తారు. శరీరము యొక్క విషయమే ఉండదు. ఆత్మగా అయిన తర్వాత, ఇక శరీరముపై మోహము ఉండదు, అందుకే తండ్రి అంటారు - ఇది చాలా ఉన్నతమైన స్థితి. సోదరీ, సోదరులు ఒకరికొకరు పేలాడుతూ ఉంటే ఎంతో డిస్సర్వీస్ చేస్తారు. ఆత్మాభిమానీ భవ, ఇందులోనే శ్రమ ఉంది. చదువులో కూడా సబ్జెక్టులు ఉంటాయి. మేము ఇందులో ఫెయిల్ అయిపోతాము అని భావిస్తారు. ఫెయిల్ అయిన కారణంగా ఇక ఇతర సబ్జెక్టులలో కూడా డీలా పడిపోతారు. ఇప్పుడు మీ ఆత్మ తన బుద్ధియోగ బలముతో బంగారుపాత్రగా అవుతూ ఉంటుంది. యోగము లేకపోతే జ్ఞానము కూడా తక్కువగా ఉంటుంది, ఇక ఆ శక్తి ఉండదు. యోగము యొక్క పదును ఉండదు. ఇది డ్రామాలో రచింపబడి ఉంది. పిల్లలు తమ అవస్థను ఎంతగా పెంచుకోవాలి అనేది బాబా అర్థం చేయించారు. ఆత్మనైన నేను రోజంతటిలో ఎటువంటి నియమ విరుద్ధమైన పనులనూ చేయడం లేదు కదా అని చూసుకోవాలి. అటువంటి అలవాటు ఏదైనా ఉంటే దానిని వెంటనే వదిలిపేయాలి. కానీ మాయ మళ్ళీ రెండవ, మూడవ రోజున పొరపాట్లు చేయించేస్తుంది. ఇటువంటి సూక్ష్మమైన విషయాలు జరుగుతూ ఉంటాయి, ఇదంతా గుప్త జ్ఞానము. ఇది మనుష్యులకేమి తెలుసు? మేము మా ఖర్చుతోనే మా కొరకు అన్నీ చేసుకుంటాము, ఇతరుల ఖర్చుతో ఎలా చేస్తాము అని మీరు అంటారు. అందుకే బాబా ఎప్పుడూ అంటూ ఉంటారు - అడగడం కన్నా మరణించడం మేలు. సహజంగా లభిస్తే అది పాల సమానమైనది, అడిగి తీసుకున్నట్లయితే అది నీరు సమానమైనది. ఎవరి నుండైనా ఏదైనా అడిగి తీసుకున్నట్లయితే అది తప్పుదు అన్నట్లుగా వారు త్యాగము చేసి ఇచ్చినట్లవుతుంది, అందుకే అది నీరైపోతుంది. ఎవరి నుండైనా ఏదైనా లాక్కొని తీసుకుంటే అది రక్తం సమానము. కొందరు చాలా విసిగిస్తారు, అప్పు తీసుకుంటే అది రక్త సమానముగా అయిపోతుంది. అప్పు తీసుకోవాల్సిన అవసరమేమీ లేదు. దానమిచ్చి మళ్ళీ తిరిగి తీసుకుంటే ఆ విషయములో కూడా హరిశ్చంద్రుని ఉదాహరణ ఉంది. అలా కూడా చేయకండి. మీకు కూడా ఉపయోగపడేలా ఒక భాగము తీసి పెట్టుకోండి. పిల్లలు ఎంత పురుషార్థము చేయాలంటే, ఇక అంతిమంలో ఒక్క తండ్రి స్మృతే ఉండాలి మరియు స్వదర్శన చక్రము కూడా స్మృతి ఉండాలి, అప్పుడే ప్రాణాలు తనువు నుండి పోవాలి, అప్పుడే చక్రవర్తి రాజులుగా అవ్వగలుగుతారు. చివరిలో స్మృతి చేయగలుగుతాములే, ఆ సమయం కల్లా అటువంటి అవస్థ తయారైపోతుంది అని కూడా కాదు. అలా అవ్వదు. ఇప్పటి నుండే పురుషార్థము చేస్తూ-చేస్తూ ఆ అవస్థను అంతిమము కల్లా సరి చేసుకోవాలి. చివరి సమయములో వృత్తి ఇంకెటు వైపుకో వెళ్ళిపోవడమనేది జరగకూడదు. స్మృతి చేయడం ద్వారానే పాపాలు అంతమవుతూ ఉంటాయి.

పవిత్రత విషయములోనే శ్రమ ఉంది అని పిల్లలైన మీకు తెలుసు. చదువులో అంతటి శ్రమ లేదు. ఈ విషయములో పిల్లలు మంచి ధ్యాసను ఉంచాలి. అందుకే బాబా అంటారు, ప్రతిరోజు మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి - నేను ఎటువంటి నియమ విరుద్ధమైన పనులను చేయలేదు కదా? నామరూపాలలోనైతే చిక్కుకోవడం లేదు కదా? ఎవరినైనా చూసి పిచ్చివానిలా ఆకర్షితం అయిపోవడం లేదు కదా? కర్మేంద్రియాలతో ఎటువంటి నియమ విరుద్ధమైన పనులను చేయడం

లేదు కదా? పాత పతిత శరీరముపై ఏమాత్రమూ ప్రేమ ఉండకూడదు. అది కూడా దేహాభిమానమే అవుతుంది. అనాసక్తులుగా ఉండాలి. సత్యమైన ప్రేమ ఒక్కరితోనే ఉండాలి, మిగిలిన వారందరి పట్ల అనాసక్తమైన ప్రేమ ఉండాలి. పిల్లలు మొదలైనవారు ఉన్నా కానీ ఎవరి పట్ల ఆసక్తి ఉండకూడదు. ఇవి ఏవైతే చూస్తున్నామో ఇవన్నీ అంతమైపోతాయి అని తెలుసు, అందుకే వాటిపై నుండి ప్రేమ తొలగిపోతుంది. ఒక్కరి పైనే ప్రేమ ఉండాలి, మిగిలినవారిపైన నామమాత్రంగా, అనాసక్తంగా ఉండాలి. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. మీ వృత్తిని చాలా శుద్ధముగా, పవిత్రముగా తయారుచేసుకోవాలి. ఎటువంటి నియమ విరుద్ధమైన తప్పుడు పనులను చేయకూడదు. చాలా-చాలా అప్రమత్తంగా ఉండాలి. బుద్ధిని ఎక్కడా వేలాడనివ్వకూడదు.

2. సత్యమైన ప్రేమను ఒక్క తండ్రి పట్ల ఉంచాలి, మిగిలిన వారందరి పట్ల అనాసక్తమైన, నామమాత్రపు ప్రేమ ఉండాలి. ఎటువంటి ఆత్మాభిమానీ స్థితిని తయారుచేసుకోవాలంటే, శరీరము పట్ల కూడా మోహము ఉండకూడదు.

వరదానము:- స్వరాజ్య సంస్కారాల ద్వారా భవిష్య రాజ్యాధికారాన్ని ప్రాప్తి చేసుకునే భాగ్యశాలీ ఆత్మా భవ
బహుకాలము రాజ్యాధికారులుగా అయ్యే సంస్కారాలు బహుకాలము భవిష్య రాజ్యాధికారులుగా చేస్తాయి. ఒకవేళ పదే-పదే వశీభూతులైతే, అధికారులుగా అయ్యే సంస్కారాలు లేకపోతే, రాజ్యాధికారుల యొక్క రాజ్యములో ఉంటారు కానీ రాజ్యభాగ్యము ప్రాప్తించదు. కావున జ్ఞానమనే దర్పణములో మీ భాగ్యము యొక్క ముఖాన్ని చూడండి. బహుకాలపు అభ్యాసము ద్వారా మీ విశేష సహయోగులైన కర్మచారులను లేక రాజ్యవ్యవహారాలను నడిపించే సహచరులను మీ అధికారముతో నడిపించండి. రాజుగా అవ్వండి, అప్పుడే భాగ్యశాలీ ఆత్మ అని అంటారు.

స్లోగన్:- సకాష్ ను ఇచ్చే సేవను చేయడానికి అనంతమైన వైరాగ్య వృత్తిని ఇమర్జ్ చేయండి.